# ప్రాణానికి తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పై కేసుల

**కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు..**
**కొల్చారం లో మెదక్-హైదరాబాద్ రహదారిపై రాస్తారోకో..**
**తుక్కాపూర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం..**







**కొల్చారం,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**రాదనుకున్న తెలంగాణను సాధించిన మొనగాడు కెసిఆర్..కెసిఆర్ మీద సిట్ అని,పొటు అని,పటు అని భారత రాష్ట్ర సమితి పార్టీని బదునాం చేసి, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని కపట నాటకం ఎత్తుకున్నారని కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లిగౌర్ శంకర్ గుప్తా నిప్పులు చెరిగారు.మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గుంపు మేస్త్రి డౌన్ డౌన్. సీఎం డౌన్ డౌన్..అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ...విచారణ పేరుతో కాలయాపన చేయకుండా.. బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు సీఎం కుట్ర పన్నుతున్నారని దమ్ముంటే అరెస్టు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పైతర సర్పంచ్ యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు కోరబోయిన లక్ష్మీపెంటయ్య అరిగే స్వర్ణలత విజయ్ కుమార్ చిన్నారం ప్రభాకర్,మాజీ సర్పంచ్ గోదావరి శ్రీధర్ గౌడ్,లంబాడి చందర్, సాజీద్ఖాన్ బాగారెడ్డి ముత్యం ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి వేమారెడ్డి ధనరాజ్,కొరంపల్లి గోపి మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి,చిన్న రాములు నింగోళ్ల చెన్నయ్య చింతల కృష్ణ,ఆశమ్మోల సత్తెనరి ఎండుగుల కృష్ణ,సాయిని సిద్ధిరాములు గౌరీశంకర్, సంగమేశ్వర్,కిష్టాపూర్ నాగరాజు గుడాల నర్సిములు దుర్గాప్రసాద్ గౌడ్,చాకలి శ్రీను గ్యాస్ కృష్ణ,నహీం బాబా తదితరులు పాల్గొన్నారు. అలాగే తుక్కాపూర్ లో సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు,ఉప సర్పంచ్ ఆరే రవీందర్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.

# ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం చేత కాదు







**కెసిఆర్ పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారు..**
**ధన్వాడ బీఆర్ఎస్ నాయకుల మండిపాటు..**

**ధన్వాడ,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాదు కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ధన్వాడ మండలం బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ధన్వాడలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు కక్షపూరితంగా 'సిట్' నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ధన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధన్వాడ సంతబజార్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి రొడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఇచ్చిన హామీలు నెలవేర్చడం చేతగాక ప్రజాగ్రహం తప్పించుకునేందుకు..డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణాలో కొనసాగుతున్న కక్ష రాజకీయాలు..వేదింపు రాజకీయాలు,ఏదో ఒక విచారణ పేరిట.. కాలాయాపన చేయాలి,ఐదేండ్లు గడపాలి సిట్ విచారణ పేరిట తెలంగాణ ఉద్యమ నేత 65ఏండ్ల కేసీఆర్ ని వేదించడం,ఆయనపై బురదజల్లేందుకు కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కుట్రలను తెలంగాణ ప్రజానీకం గ్రహిస్తుంది.

**-తెలంగాణా లో రేవంత్ సర్కారుకు రోజు రోజుకు వ్యతిరేఖత పెరుగుతుంది..**

ఆలోచన లేని పనులు..ఆవేశపూరితవాఖ్యలు.. మోసపూరిత వాగ్ధానాలే కాంగ్రెస్ సర్కారును రానున్న రోజుల్లో ముంచుతాయి..తెలంగాణ మళ్లీ ఆగమయ్యే రోజులు వస్తున్నాయి.రేవంత్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామ సర్పంచ్,లు, నాయులు,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, యువకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ కార్పొరేటర్ స్వర్గీయ నెమలి సురేష్ ఏడవ వర్ధంతి

**: నివాళులు అర్పించిన అభిమానులు**



**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మాజీ కార్పొరేటర్ స్వర్గీయ నెమలి సురేష్ 7వ వర్ధంతి కార్యక్రమం మల్లాపూర్ డివిజన్ లోని ఎస్వీనగర్ కాలనీ నెమలి సురేష్ విగ్రహం దగ్గర సూర్యచంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వర్ధంతి కార్యక్రమానికి మల్లాపూర్, శక్తి సాయినగర్, హెచ్ బి.కాలనీ, ఏఎస్. రావునగర్ డివిజన్ల వివిధ సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ నాయకులు వివిధ పార్టీ నాయకులు నెమలి సురేష్ అభిమానులు మల్లాపూర్ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి అభిమానించే నాయకునికి వర్ధంతి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నెమలి సురేష్ కార్పొరేటర్ ఎన్నిక కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కాలనీలో సమస్యలు ఉంటే సొంత డబ్బులు వెచ్చించి అనేక సేవా కార్య క్రమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తుచేసుకొని కన్నీరు పెట్టారు. అలాంటి నాయకుడు మళ్ళీ పుట్టబోడని పేర్కొన్నారు. పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడిని కొనియాడారు.

## బెల్లంపల్లిలో భారత రాష్ట్ర సమితి నిరసన..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ పేరుతో అనైతికంగా ఇబ్బందులకు గురి చేస్తూ రేవంత్ ప్రభుత్వం విచారణకు పిలవడాన్ని ఖండిస్తూ,భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు,బెల్లంపల్లి శాసనసభ్యుడు దుర్గం చిన్నయ్య, మాజీ శాసనసభ్యుల సూచనల ప్రకారం బెల్లంపల్లి పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల భారత రాష్ట్ర సమితి పార్టీ పరిశీలకుడు గోగుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ నిరసనలో బెల్లంపల్లి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల రాస్తారోకో..నిరసన



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం పలుచోట్ల రాస్తారోకో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కాల్వ కుంట్ల చంద్రశేఖరరావుని సీట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తుందని ఆరోపిస్తూ ఆదివారం రోజు జిల్లా కేంద్రం,వివిధ మండలాలతో పాటు జన్నారం మండలంలో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు.ఫోన్ టాపింగ్ కేసు సాకుతో కేసీఆర్ ను ఇబ్బందులకు గురి చేయడం,రాజకీయ కక్ష సాధింపు చర్య అని బీఆర్ఎస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారామ్మోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మునవర్ అలీ ఖాన్,సులువ జనార్ధన్,లు మండిపడ్డారు.కెసిఆర్ నివాసంలో సీట్ విచారణ జరగనున్న నేపథ్యంలో" జై తెలంగాణ,జై కేసీఆర్" అంటూ మండల బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించారు.ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించడంతో స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష తన సిబ్బందితో సహా వచ్చి నచ్చజెప్పి పార్టీ శ్రేణులను పంపించారు.ఈ సందర్భంగా మున్వర్ అలీ ఖాన్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని,ఇలాంటి మహనీయ రాజకీయ నాయకుడిని తప్పుడు ఆరోపణలతో నిందించడం ఈ ప్రభుత్వానికి తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు మునవర్ అలీఖాన్,ప్రధాన కార్యదర్శి రాజా రామ్ మోహన్ రెడ్డి,సులువ జనార్దన్,తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై అక్రమ విచారణలు సహించం..

**బీఆర్ఎస్ నేతలు**



**చెన్నూర్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా చేపడుతున్న అక్రమ విచారణలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు,చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు,మండల పార్టీ అధ్యక్షులు కలగూర రాజకుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా "జై కేటీఆర్","జై జై కేసీఆర్"అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ మణి దీపక్,భీమారం మండల మాజీ వైస్ ఎంపీపీ జనంపల్లి సమ్మయ్య,భీమారం పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గుడిమల్ల వెంకన్న,యూత్ నాయకులు సూరం గిరిదర్ రెడ్డి,కుంబ్రే బబ్లు,భూక్య రాజ్‌కుమార్ నాయక్,నీలాల తిరుపతి,సుంకరి గోపాల్,బోగె విశాల్,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ బన్నాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం





**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** కెసిఆర్ ని సిట్ విచారణ పేరుతో రాజకీయ వేదింపులకు గురి చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ డివిజన్లోని పిస్తాహౌస్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి దహనం చేయడం జరిగింది.అనంతరం రాస్తారోకో చేసి రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలు చేస్తూ రాస్తారోకో కొనసాగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్,పండ్ల కిషన్,జల్లి మోహన్ ముద్ధం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు మాస శేఖర్ రవీందర్ గౌడ్, బాలకృష్ణగౌడ్ మహమూద్ సుందర్,ఎండి హనీఫ్,ఎండి షఫీ ఎండి గౌస్ కుమార్,శ్యామ్, జిల్లాల ప్రవీణ్ బీరప్పగడ్డ బాలు తేజ,శివ,నిదాన కవి శ్రీకాంత్ సకినాలు చందు బాలేందర్,నర్సింగ్ నేత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు..



**మేడ్చల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ తన జన్మదినం సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భద్రారెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్, నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## చిలుకనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్,జల్లి ప్రశాంత్,ల ఆధ్వర్యంలో ఫ్రీ బ్లడ్ డొనేషన్,ఫ్రీ హెల్త్ క్యాంప్..





**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**చిలుకానగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్లి మోహన్,జల్లి ప్రశాంత్,ల ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రీబ్లడ్ డొనేషన్ ఫ్రీహెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఉచిత బ్లడ్ డొనేషన్ హెల్త్ క్యాంపులో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,లు పాల్గొన్నారు.ఫ్రీ బ్లడ్ డొనేషన్ కోసం స్వచ్ఛందంగా చిలకనగర్ పబ్లిక్ హెల్త్ క్యాంపులో 500మంది పాల్గొన్నారు.ఉచిత రక్త పరీక్షలు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్ మొట్టె రమేష్, కోలా రవికుమార్ గౌడ్,అంబటి జగదీష్ ముక్కాల రామకృష్ణ కొండల్ రెడ్డి,మొట్టే విజయ్ గజ్జల సత్య రాజు ఆకిటి బాల్ రెడ్డి,మాస శేఖర్, బాలచందర్,గోనె శ్రీకాంత్,ఓర్సు శేఖర్ కోకొండ జగన్ గౌస్ బన్నాల నారాయణరెడ్డి పాషా మహమ్మద్ చిలుకానగర్ గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లంపేట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం





**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిపేట శ్రీనివాస్**

**మేడ్చల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్పూర్ లోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గుండ్ల పోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్లంపేట మున్సిపల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.డబిల్పూర్ లోని అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేసే పార్టీ అని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు సురేష్ నాయక్ తల్లారి వెంకటేశ్ శ్రీశైలం యాదవ్ చిల్ల వెంకటేశ్ సాయిబాబగౌడ్ శేఖర్ మారేపల్లి సుధాకర్ కుండ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై అపవాద చేయడం అంటే ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయడమే

**వరంగల్ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...**

**బీఆర్ఎస్ నేత నేర్ధం భాస్కర్ గౌడ్**




**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని వరంగల్ రహదారి ఉప్పల్ మెయిన్ రోడ్ లో మలిదశ ఉద్యమకారులు రాష్ట్ర విఆర్ఎస్ మాజీ కార్యదర్శి నేర్తం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ అనుచిత వైఖరి నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర అంటేనే కేసీఆర్, ప్రతి తెలంగాణ కుటుంబంలో కేసీఆర్ ఒక పెద్దన్నగా, ఒక పెద్ద కొడుకుగా ఒక మేనమామగా ప్రతి ఇంట్లో కేసీఆర్ 10 సంవత్సరాల ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు.తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహోన్నతుడు కెసిఆర్ ని సిట్ విచారణ పేరుతో అవమానపరిచినారంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలని అవమానపరిచినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రతి బిడ్డ రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో,కార్పొరేషన్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీని ఓడించి,కారు గుర్తుకు ఓటు వేసి సంఘీభావాన్ని తెలిపాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దొంగ హామీలతో వచ్చిన రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ యాదగిరి లక్ష్మణ్ సుమన్ సత్యనారాయణరెడ్డి రవీందర్ రెడ్డి నరసింహ బాలు లతోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కంసాన్పల్లిలో ఘనంగా విద్యానంద మానసగల వెంకన్నగౌడ్ పాదపూజ కార్యక్రమం



**ధన్వాడ,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** ధన్వాడ మండలంలోని కంసాన్ పల్లి గ్రామంలో విద్యానంద మానసగల వెంకన్నగౌడ్ పాదపూజ కార్యక్రమం కంసాన్ పల్లి గ్రామంలో కురువ నాగప్ప నివాసం సమీపంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుశిష్య పరంపరను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి భక్తులు స్వామి వారికి పాదపూజ చేశారు.ఈ కార్యక్రమంలో గురుశిష్య బృందానికి చెందిన బి.వెంకటన్న, కురువ పెద్దమల్లప్ప, కురువ చిన్నఎల్లయ్య,కురువ సిద్ధిరాములు, లింగంపల్లి చిన్న హనుమంతు నిడుగుర్తి లక్ష్మన్న,తో పాటు పలువురు గురు శిష్యులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.భక్తుల అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.

## పీహెచ్సీల్లో అన్ని మందులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా/టేక్మల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** పీహెచ్సీల్లో ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య అధికారులను ఆదేశించారు.ఆదివారం మెదక్ జిల్లా టేక్మల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మందుల స్టాక్ రిజిస్టర్,రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు.మందుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్పై సిట్ విచారణ ప్రభుత్వ రాజకీయ దివాళాకోరుతనానికి పరాకాష్ఠ..

**టేక్మాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ భారీ నిరసన..**



**మెదక్ జిల్లా/టేక్మల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని సిట్ బృందం పదే పదే విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ ఆదివారం టేక్మాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అదే సమయంలో రైతు బంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తోందని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## కిష్టాపూర్ లో పాడైపోయిన వీధి దీపాలను వెంటనే అమర్చాలి..

**మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్**





**మేడ్చల్,ఫిబ్రవరి 01 (సూర్యరేఖ)** జిహెచ్ఎంసి పూడూర్ కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కిష్టాపూర్ లో ఐమాక్స్ లైట్లు,వీధిదీపాలు వెలగడం లేదని మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు.ఈ సమస్యపై ప్రజావాణి లో ఫిర్యాదు చేయడం జరిగిందని,కానీ ఇంతవరకు దీనిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. అదేవిధంగా వీకర్ సెక్షన్ కాలనీ ప్రధాన రహదారి జయదర్శిని కమాన్, ఇంద్రానగర్ కాలనీలో సైతం ఐమాక్స్ లైట్లు రాకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కౌన్సిలర్ తుడుం గణేష్ ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి పాడైపోయిన వీధి దీపాలు,ఐమాక్స్ లైట్లు కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు.

# జోరుగా కలప అక్రమ రవాణా

## 'వాల్టా'కు తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు..

## మామూళ్ల మత్తులో అటవీశాఖ అధికారులు.!

### ఫారెస్ట్ అధికారుల తప్పిదమే కారణమా.?



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి01 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో కలప అక్రమ రవాణాపై ఫారెస్ట్ అధికారులు తప్పుడు నివేదికలు ఇవ్వడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.ఇందన్ పెల్లి రేంజ్ కలమడుగు గ్రామంలో గత నెల14వ తేదీన దాదాపు14టేకు కలపదుంగలను అధికారులు స్వాధీనపరుచుకున్నారు.ఈ విషయంలో ఐదుగురి పై విచారణ చేపట్టినామని చెప్పిన అటవీశాఖ అధికారులు ఇప్పటివరకు వారిని అదుపులోకి దాఖలాలు లేవు..ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఇంధన్ పల్లి రేంజ్ గనిశెట్టి కుంటలో నుండి కలమడుగు గ్రామానికి దుంగలను బుల్లేరో వాహనంలో తరలించారని తెలిసింది.సంబంధిత అటవీశాఖ అధికారులు మాత్రం బుల్లేరో వాహనాన్ని కాకుండా పాడుబడ్డ టాటా మ్యాజిక్ వాహనాన్ని తీసుకువచ్చి ఇందన్ పెల్లి రేంజ్ లో పెట్టడంపై పలువురికి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆ టాటా మ్యాజిక్ వాహనంలో ఇంత భారీ టేకు దుంగలను అతడు ఒకేసారి ఎలా తీసుకువెళ్లాడు. లేదా రెండు మూడు సార్లు అక్కడికి వచ్చి తీసుకుపోతుంటే అటవీ శాఖ అధికారులకు తెలియదా.? లేక ఇదంతా అక్కడ సంబంధించిన బీట్ ఆఫీసర్ కు తెలిసి ఇదంతా జరిగినదా..? అనే అనుమానాలు పలువురిలో వ్యక్తం అవుతున్నాయి. ఎప్పుడు పర్యాటకులు వస్తూ పోతూ ఉండే ప్రదేశమైన గని శెట్టి కుంటలో నుండి ఇంతభారీ కలప అధికారులకు తెలియ కుండా ఎలా రవాణా జరిగినదన్న ఆరోపణాలు వినిపిస్తున్నాయి.ఇందులో కొంతమంది సంబంధిత అధికారులు,బేస్ క్యాంప్ సిబ్బంది హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారుల తప్పుడు నివేదిక..**

కలమడుగు ప్రాంతంలో లభించిన భారీ టేకు కలప ఇందనపెల్లి రేంజ్ కు సంబంధించిన అధికారులు వారి సమాచారం ప్రకారం అక్కడికి వెళ్లి విచారించగా గనిశెట్టి కుంటలో నుండి ఆ కలపను తీసుకువచ్చినట్లు వారి విచారణలో తేలింది.ఇందన్ పెల్లికి సంబంధించిన అధికారులు కాకుండా గనిశెట్టికుంట బీట్లో పనిచేస్తున్న అధికారి ఈ అక్రమ కలపను స్వాధీనపరచుకున్నట్లు,అతడే విచారణ చేపట్టినట్లు తప్పుడు నివేదికను ఇవ్వడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.అంటే గనిశెట్టికుంట నుండి కలప అక్కడి వరకు రవాణా జరిగినప్పుడు ఆ అధికారికి తెలియదా.!ఇతర అధికారులు విచారణ చేపట్టిన తర్వాత ఇతడు విచారణ చేసినట్టు నివేదిక ఇవ్వడం ఏమిటి,గనిశెట్టి కుంటకు సంబంధించి బీట్ ఆఫీసర్ ను రక్షించడానికి కొంతమంది సంబంధిత అధికారులు ఈ నాటకాలు ఆడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరియు సంబంధించిన అధికారులు బుల్లేరో పికప్ వాహనమే కాకుండా పాడుపడ్డ వాహనాన్ని తీసుకువచ్చి రేంజ్ కార్యాలయంలో పెట్టడంపై విచారణలో అవకతవకలు జరిగినట్లు కొంతమంది అధికారులు కుమ్మక్కయ్యారా అన్న అనుమానాలు పలువురిలో రేకెత్తిస్తున్నాయి.కలప దొంగలను తీసుకువెళ్లిన ఐదుగురిని ఇప్పటివరకు ఎందుకు రిమాండ్,కు పంపించలేదు..వారిపై ఏం చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమి..వారు తీసుకువెళ్లిన వాహనం కాకుండా వేరే వాహనాన్ని అక్కడికి తీసుకురావడంపై అనుమానం వ్యక్తం అవుతుంది. గనిశెట్టికుంట అధికారి విచారించినట్లు నివేదిక ఇవ్వడంపై లోతుగా పరిశీలించి స్మగ్లింకు పాల్పడిన 5గురు వ్యక్తులతో పాటు సంబంధిత అధికారులు,బేస్ క్యాంప్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇలాంటి తప్పుడు నివేదికలను ఉన్నతాధికారులు పరిశీలించకుండా వదిలివేస్తే అక్రమ కలప రవాణా అడ్డుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఎంపిఈఆర్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** రామాంతపూర్ శ్రీరమణపురంకాలనీలో "బిగ్ బాష్" రూఫ్ టాప్ బాక్స్ క్రికెట్,ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. యువత చెడుదారిని పడకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు.శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని ఇలాంటి బాక్స్ క్రికెట్,ను అందరూ వినియోగించుకోవాలన్నారు. బాక్స్ క్రికెట్ నిర్వాహకులు అల్లం ఆంథోనీ రెడ్డిని ప్రత్యకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అల్లం ఆంథోనీ రెడ్డి,రెవ్ ఫాదర్ ఆనంద్ భాస్కర్, అల్లం లూర్ధురెడ్డి,కాలనీ అధ్యక్షులు రత్న రెడ్డి సోమనారాయణ,చుక్కల సత్యనార్యణ శ్రీకాంత్ యాదవ్,అలీమ్,ఉపేందర్ రెడ్డి ాబురావు, శ్రీనివాస్ సందీప్ భాస్కర్ రాఘవేంద్ర జాన్ విల్సన్ పి.లుకాస్ వినయ్ లక్ష్మారెడ్డి బాలస్వామి వినయ్ రెడ్డి,కర్రె ప్రవీణ్ కుమార్ ప్రతాప్ రెడ్డి సుధాకర్,నవీన్, మనోహర్ కిషోర్,సుధీర్ రెడ్డి,దిలీప్ రెడ్డి,వినోద్ రెడ్డి, నరేంద్ర వంశీ రాయన్న సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగేలా కాంగ్రెస్ ఉద్యమం చేస్తాం







**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కార్వాన్ కేసరి హనుమాన్ ప్రాంతం పటేల్ హోటల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ ఇంచార్జ్ ఉస్మాన్ హలహాజరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్దురుకా గౌరవ్ గరీబీకా అధికార్ నినాదంతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖైరతాబాద్ డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుడు రోహిన్ రెడ్డి,అతిదులుగా మిత్ర అసోసియేట్ ఛైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ ఛైర్మన్ ఆయిందాల కృష్ణ, యువ నేత మిత్ర అభిషేక్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడమంటే.. సామాన్య ప్రజలపై బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు.గతంలో ఉపాధి హామీ చట్టంలో కాంట్రాక్టర్లపై నిషేధం ఉండేదని,కేంద్రం తెచ్చిన కొత్త చట్టంలో కన్వర్జెన్స్ పేరిట కాంట్రాక్టర్లకు ప్రవేశం కల్పించి దోపిడీకి తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ప్రధాని మోడీ విదేశాల్లో గాంధీకి మొక్కుతారని,దేశంలో మాంత్రం గాంధీ పేరులేకుండా చేస్తారని విమర్శించారు.బీజేపీ మెడలు వంచి ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు కొనసాగేలా కాంగ్రెస్ ఉద్యమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## భక్తుల భద్రత,సురక్షితకు పడాల అనంత కృష్ణ చొరవతో మరింత ఎత్తుకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**కర్వాన్ డివిజన్లోని సాహుకారి కార్వాన్ ప్రాంతంలో గల ప్రసిద్ధిగాంచిన శ్రీఏకశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో ప్రమాదకరంగా ఉన్న 500కేవీ ట్రాన్స్ఫార్మర్ను స్థానిక ప్రజలు,ఆలయానికి వచ్చే భక్తుల భద్రత కోసం,అలాగే ట్రాన్స్ఫార్మర్ పక్కనే మున్సిపల్ తాగునీటిని మోసుకెళ్లే మహిళల భద్రత పరంగా చాల ప్రమాదకరంగా ఉందని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్ల ప్రధాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ విద్యుత్ అధికారాలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సానుకూలంగా స్పందించిన అధికారులు ఆదివారం ట్రాన్స్ఫార్మర్ను సురక్షితంగా మరింత ఎత్తుకు మార్చుడానికి బస్తీ పెద్దలతో కలిసి పడాల అనంత కృష్ణ భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా బస్తీవాసుల పక్షాన పడాల అనంత కృష్ణ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు నల్ల ముకుంద్,నారాణి సిద్దార్థ్, సంకూరి మాణిక్ ప్రభు,కాడిగే మురళి,నల్ల నర్సింగ్,రావుల రఘు,చెన్న శ్రీనివాస్,విజయ్ సింగ్,చిరంజీవి,జితేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అన్నీ గమనిస్తున్నారు..

**కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంపై బీఆర్ఎస్ పార్టీ జండా ఎగురవేయడం ఖాయం..**

**బీఆర్ఎస్ పార్టీ నేతలు ధీమా వ్యక్తం..**



**ఖమ్మం,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ హాజరుకావాలని సిట్ ఇచ్చిన నోటీసు ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు.రాజకీయ దురుద్దేశంతో కూడినదని, కాంగ్రెస్ పార్టీ బొగ్గు కుంభకోణాన్ని వెలికి తీసి ప్రజా బహుళ్యంలో పెట్టినందుకు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సీట్ విచారణ భాగమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు,కల్లూరు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి దిండిగాల రాజేందర్, మాజీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్,డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ ప్రసాద్,కొటికలపూడి కళ్యాణ్, కిషోర్,మోర్తాల పిచ్చిరెడ్డి,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిద్రమత్తులో ఉన్న వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు..

**రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**జలమండలి అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ అమ్మగార్డెన్ నుండి కాటేదాన్ రేషన్ షాపు రావడానికి ప్రధాన రహదారి మార్గం నిత్యం వేలాదిమంది కంపెనీలకు వెళ్లే కార్మికులు ప్రజలు ఈ మార్గంలో నడవాలన్నారు.ఆరు నెలల నుంచి డ్రైనేజీ నిత్యం పొంగుతూ పొర్లుతూ రహదారి పొడవునా ప్రవహిస్తుందని అన్నారు.అయినా స్థానిక ఎమ్మెల్యే,కార్పొరేటర్ లకు కనీసం పట్టడం లేదన్నారు.ప్రజా సమస్యలు నిరంతరం పరిష్కరిస్తామని చెప్పుకుంటున్నా ప్రజా ప్రతినిధులు కూడా ప్రధానమైన డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడంలో విఫలమవుతున్నారన్నారు.జీహెచ్ఎంసీ నుంచి వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కు డ్రైనేజీ పనులు అప్పజెప్పడంతో వాటర్ వర్క్స్ అధికారులు కూడా డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.రేషన్ షాపు,పరిశ్రమలకు వేలాదిమంది కార్మికులు నిత్యం ఈ మార్గం ద్వారా డ్రైనేజీని తొక్కుతూ పోవాల్సి వస్తుందన్నారు.ఇప్పటికైనా అధికారులు ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు.ఈ సమస్య పరిష్కారం కాకపోతే మైలార్ దేవ్ పల్లి వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఎన్ని కుట్రలు చేసినా తలొగ్గేది లేదు






**సిట్ విచారణ పేరుతో కేసీఆర్‌ను హింసించడం సరికాదు..**
**రాజకీయ వేధింపులకు బీఆర్ఎస్ బెదరదు..**
**రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** కేసీఆర్ ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ అన్నారు.ఈ దుష్టపాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వ్యాఖ్యానించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా అర్చన జయప్రకాష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక చర్యలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించినట్లు తెలిపారు. చరిత్ర సృష్టికర్తల జోలికి వస్తే,చివరికి చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతోందని అర్చన జయప్రకాష్ విమర్శించారు. ఈ తెలంగాణ కేసీఆర్ 25 ఏళ్ల నిరంతర శ్రమ ఫలితమని,తెలంగాణకు అన్నీ తానై ముందుండి నడిపించారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ పై కేవలం రాజకీయ కక్షతో,తలాతోకా లేని కేసులు పెట్టి,విచారణల పేరుతో ఆయన స్థాయిని తగ్గించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింక్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు. తెలంగాణ పట్ల ఎలాంటి నిబద్ధత లేని వ్యక్తి చేస్తున్న కుట్ర ఇదని,ఇప్పుడు చేస్తున్న ప్రతి చర్యకు సమాధానం సాధారణంగా ఉండదన్నారు.ఈ సారి అంతకుమించి ఉంటుందననారు.కర్మ ఎవ్వరినీ వదిలిపెట్టదని ఆమె వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు జయప్రకాష్ రజనీకాంత్ గౌడ్,సదాల వెంకట్ రెడ్డి,సాయి గౌడ్ బద్దం శ్రీకాంత్ రెడ్డి,బానాల నరేందర్,జీవన్ దాసు,సదాల శ్రీనివాస్ రెడ్డి,సూర్యము సూర్య ప్రకాష్ రెడ్డి,జగన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికం

**బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు**
**మహమ్మద్ జహీరుద్దీన్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు సిట్ నోటీసులు జారీ చేయడం బాధకరమని బీఆర్ఎస్ సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.ఈ మేరకు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ,భారత రాష్ట్ర సమితి సులేమాన్ నగర్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం చింతల్‌మెట్ ప్రధాన రోడ్డు వద్ద ఘనంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన కేసీఆర్ గారిపై రాజకీయ కక్షతో ఇటువంటి నోటీసులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఇది ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న చర్య అని తీవ్రంగా ఖండించారు.ప్రజలిచ్చిన ప్రజాస్వామ్య మాండేట్‌ను గౌరవించకుండా,ప్రతిపక్ష నేతలను





లక్ష్యంగా చేసుకుని దర్యాప్తుల పేరుతో వేధింపుల కు పాల్పడటం సరికాదని అన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరగాల ని రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా సిట్ వ్యవహ రించాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ పై అక్రమ కేసులు నోటీసులు పెట్టడం మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో షేక్ నయీమ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్దుల్ రెహమాన్,మహమ్మద్ హుస్సేన్,షేక్ బాబా సయ్యద్ ఆమీర్,షజాది బేగం,మహిళా అధ్యక్షు రాలు రాధా,ఇబ్రాహీం మహమ్మద్ షకీల్, మహమ్మద్ దస్తగీర్ జంపాల అనేక మంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు సృష్టించి ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు

**కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** తెలంగాణ సాధకుడు ఉద్యమనేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును విచారణ పేరుతో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకుల బృందం కేసీఆర్ మద్దతుగా తెలంగాణ భావన్ లో తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా రేవంత్ రెడ్డి సారాద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కెసిఆర్ ను వేధిస్తుందని,వారిని అవమానిస్తూ అమానుషంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ పేరుతో కట్టుకథలు సృష్టించి ఇప్పుడు సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన చర్యకు పాటుపడుతుందని అన్నారు.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, కేసీఆర్ కి పూర్తి సంఘీభావం ప్రకటించారు.

## బాధితుడి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కౌడిపల్లి ఎస్సై అమర్



**కౌడిపల్లి,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** బాధితుల ఫిర్యాదుపై వారి ఇంటికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసే కార్యాచరణలో భాగంగా కేసు నమోదు చేసినట్లు కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై అమర్ తెలిపారు.కౌడిపల్లి మండలం వడ్డెర కాలనీకి చెందిన వర్షిత్ అనే బాలుడు రోడ్డు దాటుతుండగా,గుర్తు తెలియని కారు ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బాలుడికి తలకు,కాలుకు గాయాలు అయ్యాయి. బాలుడి తల్లి మృతి చెందగా,తండ్రి దూరంగా ఉండడంతో ప్రస్తుతం అతడు తన తాతనాన్నమ్మల వద్ద నివసిస్తున్నాడు.సమాచారం అందుకున్న వెంటనే కౌడిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై అమర్ బాధితుడి నివాసానికి వెళ్లి,కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు స్వీకరించి,కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. "ఎఫ్ఆర్ఐ ఎట్ డోర్ స్టెప్" కార్యక్రమం ద్వారా మహిళలు,పిల్లలు,వృద్ధులపై దాడులు,రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు,వేధింపుల వంటి సందర్భాల్లో బాధితులకు భరోసా కలుగు తుందని, పోలీసులు నేరుగా ఇంటికే వెళ్లి కేసు నమోదు చేస్తారని తెలిపారు.

## ఘనంగా గోన ఫిలిప్ 73వ జన్మదిన వేడుకలు..



**ఉప్పల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** ఉప్పల్ స్వరూప్ నగర్ హోరేబ్ చర్చిలో గోన ఫిలిప్ కు పలువురు క్రైస్తవ నాయకులు పాస్టర్లు బిషప్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రెవ ప్రభుచరణ్ మాట్లాడుతూ...సమాజసేవ,ఆధ్యాత్మిక సువార్త సేవ పరిచర్య,పాస్టర్ ఫెలోషిప్ ఫౌండర్ గా,రాజకీయ పార్టీల అనుబంధ మరియు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ క్రైస్తవుల సంక్షేమం కొరకు గోన ఫిలిప్ పనిచేయడం అభినందనీయమని చెప్పారు.దేవుని ఆశీర్వాదాలు ఫిలిప్ కుటుంబానికి, హోరేబ్ చర్చికి,ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి తోడుగా ఉండాలని పలువురు పాస్టర్లు ప్రార్థనలు చేశారు.ఆరాధన టివి జాన్ పాల్ బైబిలు వాక్యం బోధించారు.ఈ కార్యక్రమంలో యుసీపిడబ్లుఎ సభ్యులు పాస్టర్లు డేవిడ్ సన్, రమేష్,గోన అనిల్,రెవ కుమార్,జెరుషలేము మత్తయ్య,తేజోమయ,అగ్రిప్ప రాజ్, బీఆర్ఎస్ క్రిస్టియన్ నాయకులు రావులపాటి మోజెస్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేట మున్సిపాలిటీలో పోలీసుల తనిఖీలు ముమ్మరం..



**మేడ్చల్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట మున్సిపాలిటీ వార్డులలో సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో దుండిగల్ పోలీస్ స్టేషన్,మేడ్చల్ స్టేషన్ సిబ్బందితో కలిసి శాంతి భద్రతల పర్యవేక్షణ చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీలు,బస్తీలలో పెట్రోలింగ్ నిర్వహించారు.ప్రజలలో విశ్వాసం కలిగించడానికి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు చేపడుతున్నట్లు సీఐ సత్యనారాయణ వెల్లడించారు.శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఐ కిరణ్,ఎస్సైలు మన్మధ్,అనిత,సురేష్,యతీష్ చంద్ర, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమంలో పని చేసినవారిని విస్మరిస్తే కార్వాన్ లో 'కారు' ఉనికికే ప్రమాదం..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన కార్వాన్ నియోజక వర్గం ప్రాంత నాయకులు పదవులకు అర్హులు కాదా.? అంటూ ఆ ప్రాంత నేతలు పార్టీ అధిష్టాన్ని ప్రశ్నిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న పలువురిని అధిష్టానం స్థానిక పెద్దలు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమంలో కీలకంగా పని చేసి,కేసులపాలైన వారిని చిన్నచూపు చూడడంపై ఉద్యమ నేతలు మండిపడడమే కాకుండా అధికార పార్టీపై అలకబూనుతున్నారు.బీఆర్ఎస్ పార్టీ రెండు దఫాలుగా అధికారంలోకి వచ్చినా తమను ఎందుకు పట్టించు కోవడంలేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసున్నారు.ఉద్యమంలో పాల్గొనని,పార్టీలు మారిన నాయకులకు పదవులు వరిస్తుండగా, తమకు తగిన గుర్తింపు లేకుండా పోతుందనే నిరసన గళం విప్పుతున్నారు.హైద్రాబాద్ కు కార్వాన్ నియోజకవర్గం గుండెకాయ లాంటిదని ప్రాంతానికి బీఆర్ఎస్ పార్టీ కనీసం ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు సీనియర్ నేతలు చెబుతున్నారు.ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఆది నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న వారిని విస్మరిస్తే పార్టీకే తీరని నష్టం వాటిల్లే ప్రమాద ఉందని,ఆయా ప్రాతాలలో రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పార్టీ అసంతృప్తులపై బీజేపీ,కాంగ్రెస్కన్నేసి ఉంచిన విషయం పార్టీ గుర్తించాలని,ఏ మాత్రం వీలు చిక్కినా కారు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని అసంతృప్తి నేతలు చెబుతున్నారు.సీనియర్ నాయకుల కష్టానికి తగి గుర్తింపు దక్కేలా చూడాలని పార్టీ అధిష్టానాన్నికార్వాన్ నేతలు కోరినట్లు పేర్కొన్నారు.

## ధూల్ పేట్ లో నలుగురు అరెస్ట్..30 కిలోల గంజాయి స్వాధీనం



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** ధూల్ పేట్ ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని రహీంపుర శివలాల్ నగర్ లో ఎస్టీఎఫ్ బృందం భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుంది.వివరాల్లోకి వెళితే ఒడిశా నుంచి అక్రమంగా తీసుకువచ్చిన 30 కిలోల గంజాయిని అమ్మకాలకు సిద్ధం చేస్తుండగా దాడులు చేశారు.ఈ ఘటనలో 12మంది అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.అరెస్ట్ అయిన వారిలో సంగీత్ సింగ్,హరికృష్ణ,సునీల్ సింగ్ సహా నలుగురు ఉన్నారు.గంజాయి విలువ సుమారుగా రూ.15 లక్షలకుపైగా ఉంటుందని అధికారులు తెలిపారు.

## మంచిర్యాల రేపు ప్రజావాణి రద్దు..



**మంచిర్యాల,ఫిబ్రవరి01 (సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు,సిబ్బంది అంతా కీలక పనుల్లో నిమగ్నమై ఉండటంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన వివరించారు. ప్రజావాణి కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు దూర ప్రాంతాల నుంచి ఎంతో వ్యయప్రయాసలతో కలెక్టరేట్‌కు వస్తారని అలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారం సాధ్యంకాకపోతే వారి సమయం,శ్రమ వృథా అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజల మేలును దృష్టిలో పెట్టుకుని, వారు అనవసరంగా ఇబ్బందులు పడకూడదన్న ఆలోచనతోనే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజలు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి రావద్దని సూచిస్తూ,ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రజావాణిని మళ్లీ నిర్వహించే తేదీని ముందుగానే ప్రకటిస్తామని తెలిపారు.ప్రజలు అధికారుల సూచనలను గౌరవించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## చెత్త సేకరణ అస్తవ్యస్తం ఆందోళనలో 28వ వార్డు వాసులు..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి01 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం లోని 28వ వార్డులో గత 15 రోజులుగా చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్త సేకరణ వాహనం క్రమం తప్ప కుండా రాకపోవడంతో ఇళ్ల ముందు చెత్త పేరుకుపోయి కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లు తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పూర్తిగా దెబ్బతినడంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వార్డు వాసులు ఆందోళన చెందుతున్నారు. చెత్త బండి రాకపోవడంతో కొందరు తమ సొంత వాహనాలపై చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇది తమకు అదనపు భారంగా మారిందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, క్రమం తప్పకుండా చెత్త సేకరణ వాహనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని 28వ వార్డు ప్రజలు కోరుతున్నారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రాయికల్ మున్సిపాలిటీ ఐదవ వార్డులో ఇంటింటి ప్రచారం..

**జనసేన అభ్యర్థి కాశవేణి హేమలత మల్లికార్జున్**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మున్సిపల్ ఎన్నికలలో 5 వార్డులో కౌన్సిలర్గ కాశ వేణి హేమలత మల్లికార్జున్ జనసేన పార్టీపై పోటీ చేస్తున్న హేమలత ఎన్నికల ప్రచారంలో భాగంగా 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్క ఓటర్ నీ కలుస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. జనసేన పార్టీ తరుపున ప్రతి సమస్యను పరిగణలోకి తీసుకోని సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇస్తూ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నా నన్ను ఆశీర్వదించాలని కోరుతూ ప్రచారం చేసారు.మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది.ఈ ప్రచారంలో పార్టీ నాయకులు జగిత్యాల జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్,బొల్లి రాము,బత్తిని బాబూగౌడ్,శ్రీనివాస్, కార్యకర్తలు వార్డు మహిళలు పాల్గొన్నారు.

# పదవ వార్డులో మహిళల తీర్పు మాధవి వైపు మొగ్గిన ఓటు.!










**రామయంపేట,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**రామయంపేట మున్సిపల్ పదవ వార్డులో ఎన్నికల పోరు కీలక మలుపు తిరిగింది.ఇంటింటా సాగుతున్న అభ్యర్థి మద్దెల మాధవి రమేష్ ప్రచారం ఇప్పుడు రాజకీయ ప్రచారం స్థాయిని దాటి మహిళా ఉద్యమంలా మారింది.వార్డులోని మహిళలు స్వయంగా ముందుకొచ్చి మాధవికి బ్రహ్మరథం పడుతుండటం ఎన్నికల వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోంది.వంటింటి సమస్యల నుంచి వీధి సమస్యల వరకూ తమ గళాన్ని వినిపించేందుకు మహిళలు మాధవి వెంట నడుస్తున్నారు.“మనలో ఒకరుమన బాధ తెలిసిన నాయకురాలు”అన్న భావనతో ఇంటింటా మాధవికి మహిళల నుంచి వస్తున్న స్పందన స్పష్టమైన రాజకీయ సంకేతంగా మారింది.ఈ క్రమంలో పదవ వార్డులో నిర్వహించిన భారీ ర్యాలీకి మహిళలే ముందు వరుసలో నిలిచారు. సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా మహిళల ఉత్సాహం ధైర్యం నినాదాలతో ర్యాలీ ఉగ్రూతలూగింది.ఈ ర్యాలీలో తిరుపతిరెడ్డి, సుప్రబాత్,పల్లె జితేందర్ గౌడ్,బాజ చంద్రం కొండల్ రెడ్డి ఎస్.కే.హైమద్, అస్మద్దీన్ కన్నాపురం కృష్ణగౌడ్ తదితరులు పాల్గొని మాధవి రమేష్‌కు సంఘీభావం ప్రకటించారు.మహిళా శక్తి కదలికతో పదవ వార్డు ఎన్నికల్లో మద్దెల మాధవి రమేష్ గెలుపు దిశగా అడుగులు వేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పద్దు ఆమోదయోగ్యమైంది

**రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్,జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాద విజయ్ కుమార్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి01(సూర్యరేఖ)** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చారిత్రాత్మక బడ్జెట్ అని రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్,జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాద విజయ్ కుమార్ అన్నారు.140 కోట్ల మంది ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ గా అభివర్ణించారు.నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ దిశగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. ఇన్కమ్ టాక్స్ స్లాబులు యధావిధిగా కొనసాగనున్నాయన్నారు.ఏప్రిల్ 1 నుంచి కొత్త ఇన్కమ్ టాక్స్ చట్టం అమల్లోకి రాబోతుందని వెల్లడించారు.సామాన్యులు సైతం ఇన్కమ్ టాక్స్ రిటర్న్ను ఫైల్ చేసేలా మార్పులు చేశామని సరళతరం చేసిన ఫారాలు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు.చదువులు వైద్యంపై టీడీఎస్ 5శాతం శాతం నుంచి 2 శాతానికి తగ్గించనున్నారన్నారు.మ్యాన్ పవర్ సరఫరా చేసే సంస్థలపై ఒకటి లేదా రెండు శాతం పన్ను ఉంటుందని తెలియజేశారు.అలాగే సవరించిన పన్ను రిటర్నుల దాఖలు గడవు పెంచుతున్నామని,డిసెంబర్ 31 నుంచి మార్చి 31 వరకు పొడగిస్తున్నట్లు తెలియజేశారు. చెన్నై-హైదరాబాద్,సిలిగుడి-వారణాసి,పూణే-హైదరాబాద్,హైదరాబాద్-బెంగుళూరు,చెన్నై-బెంగళూరు,ముంబై-పూణే,బెంగళూరు-వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించారు.నూతన బడ్జెట్లో సామాన్యులకు శుభవార్త అని అన్నారు.ఔషధ రంగంలో భారీగా తగ్గనున్న ధరలు,మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ బ్యాటరీల ధరలు తగ్గనున్నాయన్నారు.ఆర్థిక నేరాలకు విధించే జరిమానా శిక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు.ఆర్థిక నేరాల్లో విధించే శిక్షలు తగ్గిస్తున్నట్లు లోక్ సభలో బడ్జెట్ స్పీట్స్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారన్నారు.పన్ను వివాదాల్లో క్రిమినల్ చర్యల తీవ్రత తగ్గిస్తామని తెలిపారు.పన్ను వివాదాల్లో జైలు శిక్ష రెండెళ్లకు తగ్గిస్తున్నామని ఒకవేళ జరిమానా చెల్లిస్తే రెండేళ్ల జైలు శిక్ష కూడా మినహాయింపు ఇవ్వబోతున్నట్లు తెలిపారు.అన్ని రంగాల వారికి ఈ బడ్జెట్ ఊరట కలిగిస్తుందన్నారు.ఇంత మంచి బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.!





**బీఆర్ఎస్ నిరసన ర్యాలీరేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం..**

**రామాయంపేట,ఫిబ్రవరి01(సూర్యరేఖ)**ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ రామాయంపేట మున్సిపల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు.నల్ల బ్యాడ్జీలు ధరించిన నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మెదక్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కేసీఆర్‌పై నోటీసులు రాజకీయ కక్షతో ఇచ్చినవేనని,ఇది తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి అని విమర్శించారు.ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంటారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్. పుట్టి విజయలక్ష్మి యాద గిరి భాజా చంద్రం. చౌద రి సుప్రభాత్ రావు కొండల్ రెడ్డి,ఎస్.కె అహ్మద్, కన్నాపురం కృష్ణ గౌడ్,ఒగ్గు శ్రీకాంత్ సాగర్, అస్మద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

